భార్యతో గొడవపడి భర్త ఆత్మహత్య

బంజారాహిల్స్, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): భార్యతో గొడవపడి భర్త ఆత్మహత్య చేసుకున్నాడు. అనంతపురానికి చెందిన వసంతరాణి, చిరంజీవి భార్యాభర్తలు. వీరికి 2005లో వివాహమైంది. ఇద్దరు పిల్లలున్నారు. చిరంజీవి లేబర్ పనిచేసూ కుటుంబంతో కలిసి బంజారాహిల్స్ రోడ్డు నెంబరు-12లో ఉంటున్నారు. చిరంజీవి రోజూ మద్యం తాగొచ్చి భార్యతో గొడవ పడేవాడు. వేసవి సెలవులు రావడంతో ఈనెల 24న పిల్లలు ఊరెళ్లారు. అదే రోజు రాత్రి చిరంజీవి మద్యం తాగొచ్చాడు. వారించినందుకు భార్యతో గొడవపడ్డాడు. ఇద్దరి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. దీంతో వసంతరాణి తమ ఇంటి పక్కనే ఉండే సోదరుడి ఇంటికి వెళ్లింది. కొద్ది సేపటికి ఇంటికి తిరిగొచ్చే సరికి బెడ్‌రూం తలుపు పెట్టి ఉంది. ఎంతపిలిచినా పలకపోవడంతో సోదరుడు, స్థానికుల సహాయంతో తలుపు పగులగొట్టి చూడగా చిరంజీవి ఫ్యాన్‌కు ఉరేసుకొని కనిపించాడు. అతడిని కిందకు దించి చికిత్స నిమిత్తం అపోలో ఆస్పత్రికి తరలించగా ఈనెల 25న మృతి చెందాడు. బంజారాహిల్స్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

బంజారాహిల్స్, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి చెందాడు. ఈ ఘటన జూబ్లీహిల్స్‌లో జరిగింది. కొడంగల్ సమీపంలోని దామరగిద్ద మండలం లోపర్తి గ్రామానికి చెందిన శాంతయ్య దినసరి కూలీ. భార్య ఇద్దరు పిల్లలతో కలిసి జూబ్లీహిల్స్ రోడ్డు నెంబర్-51 గురుబ్రహ్మ నగర్‌లో నివాసముంటున్నాడు. భార్య, పిల్లలు సొంత గ్రామానికి వెళ్లగా శాంతయ్య తన తండ్రితో కలిసి నాలుగు రోజుల క్రితం దర్గా వద్ద ఉన్న కల్లు దుకాణానికి వెళ్శాడు. అక్కడ ఇద్దరూ కల్లు తాగారు. మత్తులో శాంతయ్య ఎక్కడికో వెళ్ళిపోయి రెండు రోజుల తరువాత బస్తీకి వచ్చాడు. ఎక్కడికి వెళ్లావంటూ సోదరుడు చిన్న మాణిక్యం మందలించాడు. ఈ విషయంపై ఇద్దరి మధ్య గొడవ జరిగింది. ఈక్రమంలో శాంతయ్య కింద పడి స్పృహ తప్పి పడిపోయాడు. బస్తీ వాసులు అతడిని అపోలో ఆస్పత్రికి తరలించగా వైద్యులు మృతి చెందినట్టు ప్రకటించారు. మృతదేహాన్ని సొంతూరుకు తీసుకెళ్లారు. శాంతయ్య మృతికి సంబంధించి తమకు ఎలాంటి ఫిర్యాదులు అందలేదని జూబ్లీ హిల్స్ పోలీసులు తెలిపారు.

కారు ఢీకొని ఏఎస్ఐకు గాయాలు

బంజారాహిల్స్, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): సీఎం రూట్ బందోబస్తు నిర్వహిస్తున్న ఓ ఏఎస్ఐను కారు వేగంగా వచ్చి ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడ్డాడు. బండ్లగూడకు చెందిన ఎండీ ఉస్మానుల్లాఖాన్ బంజారాహిల్స్ ట్రాఫిక్ పోలీసుస్టేషన్ ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్నారు. ఈనెల 25 సీఎం రూట్ బందోబస్తులో భాగంగా బంజారాహిల్స్ రోడ్డు నెంబరు-2లో విధులు నిర్వహిస్తున్నాడు. ఇదే సమయంలో (టీఎస్ 09 ఎఫ్‌వీ 8723) కారు వేగంగా వచ్చి ఉస్మానుల్లాఖాన్‌ను ఢీకొట్టడంతో పైకి ఎగిరి అడుగు దూరంలో కింద పడగా తీవ్రగాయాలయ్యాయి. అక్కడే ఉన్న మిగతా సిబ్బంది చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తలరించారు. బంజారాహిల్స్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వ్యక్తిపై పెంపుడు కుక్కల దాడి.. యజమానిపై కేసు

బంజారాహిల్స్, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): వ్యక్తిపై పెంపుడు కుక్కలు దాడి చేయడంతో వాటి యజమానిపై బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. రాజీవ్‌నగర్‌కు చెందిన ఎన్. పవన్‌కుమార్ ప్రైవేట్ ఉద్యోగి. ఈనెల 23న పని నిమిత్తం అతను బంజారాహిల్స్ రోడ్డు నెంబర్-2లోని జవహర్‌నగర్‌కు వచ్చాడు. అక్కడ రెండు పెంపుడు కుక్కలు అతడిపై దాడి చేశాయి. ఇదే విషయాన్ని యజమానికి చెబితే అతను పట్టించుకోలేదు. దీంతో బాధితుడు బంజారాహిల్స్ పోలీసులను ఆశ్రయించాడు. యజమానిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఆన్‌లైన్‌లో డబ్బులు వేస్తానని మోసం

యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): ఆన్‌లైన్‌లో డబ్బులు వేస్తానని మోసం చేసిన వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ సంఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సనత్‌నగర్ ప్రాంతానికి చెందిన దాసరి సురేష్‌బాబు ఓ ప్రైవేట్ ఆఫీస్‌లో ఎన్.సత్యనారాయణ అనే అధికారి వద్ద ఆఫీస్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నాడు. ఈనెల 25వ తేదీ తన అధికారి ఎన్.సత్యనారాయణతో కలిసి సురేష్‌బాబు ఎస్‌బీఐ ఏటీఎం వద్దకు వెళ్లారు. సత్యనారాయణ కారులో ఉండగా సురేష్‌బాబు రూ. 47వేలు ఏటీఎంలో డిపాజిట్ చేసేందుకు వెళ్లాడు. క్యాష్ డిపాజిట్ మెషిన్(సీడీఎం)లో డబ్బులు డిపాజిట్ చేసే సమయంలో ఒక వ్యక్తి వచ్చి నేను ఫోన్ పే చేస్తాను.. నాకు క్యాష్ ఇవ్వండని అడిగాడు. దీంతో సురేష్ అతడికి తన అధికారి ఫోన్ పే నెంబర్ ఇచ్చాడు. అతను ఫోన్ పేలో రూ. 15వేలు వేసినట్టు మెస్సేజ్ చూపించాడు. తరువాత మరో రూ. 5 వేలు వేస్తానని చెప్పి మొత్తం రూ. 20వేలు తీసుకున్నాడు. మిగిలిన రూ. 27వేలు మిషన్‌లో డిపాజిట్ చేసి వచ్చిన సురేష్ తన ఆఫీస్ అధికారితో రూ. 20 వేలు వచ్చాయేమో చూడమని చెప్పగా.. ఆ డబ్బు రాలేదు. దీంతో ఎంత వెతికినా ఆ వ్యక్తి కనపించలేదు. బాధితుడు మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

షాపు ఎదుట పార్క్‌చేసిన బైక్ మాయం

యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): రోడ్డు పక్కనున్న షాపు ఎదుట బైక్ పార్క్ చేసి షాపులోకి వెళ్లి చూసేలోపు బైక్ మాయమైన ఘటన మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఇంజనీర్స్‌కాలనీలో నివాసముండే శ్రీకాంత్ పాలగిరి డిమార్ట్‌లో రీజినల్ ఎగ్జిక్యూటివ్ మనేజర్. ఈ నెల 25న ఉదయం 9.45గంటల సమయంలో రోడ్డుపక్కన తన ద్విచక్రవాహనం ఆపి షాపులోకి వెళ్లాడు. కొద్ది నిమిషాల్లో వెనక్కి తిరిగి చూస్తే బైక్ కనిపించలేదు. మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

దొంగతనానికి పాల్పడ్డ వాచ్‌మన్ అరెస్టు

ఖైరతాబాద్, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): దొంగతనానికి పాల్పడిన వాచ్‌మన్‌ను ఖైరతాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్ఐ మధుసూదన్ తెలిపిన వివరాల ప్రకారం.. తుమ్మలబస్తీకి చెందిన శివకుమార్ కుటుంబం గతనెల 17న తీర్థయాత్రలకు వెళ్లి ఈనెల 13న ఇంటికి చేరుకున్నారు. ఇంటికి రాగా వారు వేసిన తాళం కాకుండా మరో తాళం ఉండడంతో తాళం చెవిలు తయారీదారుడితో ఇంటిని తెరిపించారు. తీరా ఇంట్లోకి వెళ్లి చూడగా 10 వేల నగదు, వెండి పట్టాలు, కుట్టు మిషన్, ఇతర వెండి వస్తువులు కనిపించలేదు. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు బాధితుల ఫిర్యాదు మేరకు తమ సమీప బంధువుల అపార్టుమెంట్‌లో వాచ్‌మన్‌గా పనిచేస్తున్న రఫిక్‌ను విచారించగా నిందితుడిగా గుర్తించి రిమాండ్‌కు తరలించారు.

బాలికను వేధించిన యువకుడిపై పోక్సో కేసు

బర్కత్‌పుర, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయమైన ఓ బాలికను ప్రేమ పేరుతో వేధించిన యువకుడిపై కాచిగూడ పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. ఎస్ఐ నరేష్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. శివరాంపల్లిలో నివసిస్తున్న సాయికిరణ్ అలియాస్ నాని(20) కూలిపని చేస్తుంటాడు. కాచిగూడ ప్రాంతానికి చెందిన ఓ బాలిక ఇన్‌స్టాగ్రామ్‌లో అతడికి పరిచయమవగా ప్రేమ పేరుతో వేధించాడు. బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు నిందితుడిని శుక్రవారం అదుపులోకి తీసుకొని పోక్సో కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.



వరప్రసాద్‌ను సన్మానిస్తున్న కార్యక్రమ నిర్వాహకులు, అతిథులు

మంత్రముగ్ధులను చేసిన ఘంటసాల గాన వైభవం

చిక్కడపల్లి, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): సుప్రీంకోర్టు ప్రముఖ న్యాయవాది డా. జీవీఎన్‌ఆర్‌ఎస్‌ఎస్‌ఎస్ వరప్రసాద్ ఘంటసాల పాటలు, పద్యాలు, భగవద్గీత శ్లోకాలు అద్భుతంగా ఆలపించి శ్రోతలను మంత్రముగ్ధులను చేశారు. ఘంటసాల గానవైభవాన్ని మరో యాభై ఏళ్ళు ముందుకు తీసుకెళ్లే ప్రయత్నంలో భాగంగా శుక్రవారం త్యాగరాయగానసభలో ఘంటసాల స్వరామృతధార పేరిట స్వరసమ్రాట్ డా. టి.శరత్‌చంద్ర సంగీత సారధ్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వరప్రసాద్‌ను సన్మానించారు. కార్యక్రమ నిర్వాహకురాలు శివరమ్యధరణి ప్రగడకు ఆమె ఘంటసాల పాటకు చేసిన సేవకు గుర్తింపుగా అభినవ గానకళా సరస్వతి బిరుదు ప్రదానం చేశారు. పూర్వ న్యాయమూర్తి జస్టిస్ మాధవరావు, సుందరకాండ శ్రీనివాస్, నటుడు కుమారన్, నటి సౌమ్య, తెలంగాణ ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ ప్రతాని రామకృష్ణగౌడ్, సినీ రచయిత రాజేంద్రప్రసాద్, జీవీఆర్‌చౌదరి, నటుడు జెమిని సురేష్, జ్వాల కోటి పాల్గొన్నారు.



శ్రీరామ గండికోట వడ్డెర కమ్యూనిటీ భవనాన్ని ప్రారంభిస్తున్న సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్



దానం నాగేందర్‌ను గెలిపించాలని శ్రీరామ్‌నగర్ మసీదు వద్ద కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహిస్తున్న రహ్మత్‌నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి, స్థానిక నాయకులు - యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి)

గెలిపించండి.. అభివృద్ధి చేస్తా

● సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్

తార్నాక, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ అభివృద్ధి చెందాలంటే తను భారీ మెజారిటీతో గెలిపించాలని సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ అన్నారు. శుక్రవారం తార్నాక డివిజన్ మాణికేశ్వర్ నగర్‌లోని శ్రీరామ గండికోట వడ్డెర కమ్యూనిటీ భవనాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మాణికేశ్వర్ నగర్‌లో రోడ్ షో నిర్వహించి హస్తం గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈసందర్భంగా దానం నాగేందర్ మాట్లాడుతూ.. సికింద్రాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేసిందేమీ లేదని, తనను గెలిపిస్తే కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేక నిధులు తీసుకొచ్చి అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మాణిక్యేశ్వర్ నగర్ బస్తీలో రూ. 50కోట్లతో ప్రభుత్వ ఆస్పత్రి నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంగీకారం తెలిపారని, వడ్డెర కులస్థుల సంక్షేమానికి వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా ఉన్నారని చెప్పారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, సికింద్రాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదం సంతోష్, జీడీ అమర్నాథ్ గౌడ్, శ్రీరామ గండికోట వడ్డెర సొసైటీ అధ్యక్షుడు గండికోట కుమార్, ప్రధాన కార్యదర్శి జి.కిరణ్, శ్రీనివాస్, వెంకటేశ్, యాదయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీని గద్దె దించాలి : చెన్నయ్య

పంజాగుట్ట: దేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లను కాపాడుకోవాలన్నా, రాజ్యాంగాన్ని రంచుకోవాలన్నా కేంద్రంలో బీజేపీని గద్దె దించాలని మాల ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ జి.చెన్నయ్య అన్నారు. సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ శుక్రవా రం నియోజకవర్గ పరిధిలోని పంజాగుట్టతో పాటు పలు బస్తీల్లో జేఏసీ నాయకులతో కలిసి ఆయన పర్యటించారు. ఆయా ప్రాంతాల్లో సమావేశాలు ఏర్పాటు చేసి మాలలు, దళిత బహుజనులు కలిసి కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్‌ను గెలిపించాలని కోరారు. సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో బస్తీలలో పర్యటిస్తూ మాలలను సంఘటితం చేస్తూ కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుకు కృషి చేస్తామన్నారు. ఆయన వెంట వర్కింగ్ చైర్మన్‌లు పి.భానుప్రకాష్,బూర్గుల వెంకటేశ్వర్లు, జి.రమేష్, మన్నే శ్రీధర్ రావు, వినయ్ కుమార్, ఎస్.రమేష్, తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న జేఏసీ చైర్మన్ చెరుకు రాంచందర్

దానంకు మద్దతుగా ఉంటాం : జేఏసీ

బంజారాహిల్స్: సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్‌కు తమ మద్దతు ఉంటుందని రాష్ట్ర మాల సంఘాల జేఏసీ ప్రకటించిం ది. బంజారాహిల్స్ రోడ్డు నెంబరు-14 నందినగర్‌లోని జేఏసీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జేఏసీ చైర్మన్ చెరుకు రాంచందర్ మాట్లాడుతూ... బడుగు, బలహీన వర్గాల వారికి సామాజిక న్యాయం జరగాలంటే కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. దేశంలో దళితులు, మైనారిటీలపై అనేక దాడులు, దౌర్జన్యాలు చేస్తున్న బీజేపీ రాజ్యాంగాన్ని కూడా మారుస్తామనడం విడ్డూరంగా ఉందని, ఇలాంటి పార్టీని ఓడించాలన్నారు. సికింద్రాబాద్‌లో దానం నాగేందర్ గెలుపునకు తాము ప్రచారం చేపడతామన్నారు. సమావేశంలో జేఏసీ వైస్ చైర్మన్ ఎస్ నాను, తాలూకా అనిల్, వెంకటస్వామి, వెంకటేశ్వర్లు, భిక్షపతి పాల్గొన్నారు.

కూకట్‌పల్లిలో అగ్ని ప్రమాదం

కూకట్‌పల్లి, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లిలో గురువారం అర్ధరాత్రి భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకొంది. ఇన్‌స్పెక్టర్ కృష్ణమోహన్ తెలిపిన వివరాల ప్రకారం.. కూకట్‌పల్లి ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌కు ఆనుకొని ఉన్న కూలర్ల విక్రయదుకాణంలో రాత్రి 12 గంటల సమయంలో మంటలు చెలరేగాయి. దుకాణాలకు ఆనుకొని ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌కు చెందిన ద్విచక్రవాహనాలు, ఆటోలను పార్కింగ్ చేసి ఉండడంతో మంటలు వాటికి కూ డా అంటుకొన్నాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపకశాఖ సిబ్బంది రంగంలోకి దిగి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ప్రమా దంలో లక్షల విలువ చేసే 20కుపైగా ద్విచక్రవాహనాలు, కూలర్లు కాలి పోయాయి. అగ్ని ప్రమాదంపై విచారణ చేస్తున్నామని పోలీసులు తెలిపారు.



దుకాణంలో వ్యాపిస్తున్న మంటలు

ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలి

పంజాగుట్ట, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్‌ఎస్‌లను ఓడించాలని, ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యుడు వేములపల్లి వెంకట్రామయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు జేవీ.చలపతిరావు, ఆవునూరి మధు, టి.శ్రీనివాస్‌తో కలిసి మాట్లాడారు. రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, అన్ని తరగతుల ప్రజలు, రాష్ట్రాల హక్కులపై మోదీ ప్రభుత్వం దాడులు చేస్తోందని ఆరోపించారు. మతం, కులం, భాషల పేరిట ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి చీలికలు తెస్తోందని అన్నారు. మోదీ పాలనలో ధరలు ఆకాశాన్నంటాయని, నిరుద్యోగం పెరిగిందని ఆరోపించారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో తెలంగాణ అప్పులకుప్పగా మారిందని, కాళేశ్వరం ప్రాజెక్టులో భారీ కుంభకోణం జరిగిందని ఆరోపించారు. ఆదివాసీ హక్కుల కోసం పోరాటం చేస్తున్న ఆదిలాబాద్ లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణ, మహబూబాబాద్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న న్యూడెమోక్రసీ పార్టీ అభ్యర్థి ఎం.మురళీకృష్ణను గెలిపించాలని కోరారు.



మాట్లాడుతున్న వేములపల్లి వెంకట్రామయ్య

గిరిజనులను కాంగ్రెస్ మోసం చేసింది

పంజాగుట్ట, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): అసెంబ్లీ ఎన్నికల్లో తమ ఓట్లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ తమను మోసం చేసిందని గిరిజన సంఘాల జేఏసీ అధ్యక్షుడు అశోక్ రాథోడ్ ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెబుతామని హెచ్చరించారు. బీజేపీకి తమ మద్దతు ఉంటుందని, ఆ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామని అన్నారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో జేఏసీ నాయకులతో కలిసి మాట్లాడారు. సామాజిక న్యాయం పేరుతో కాంగ్రెస్ పార్టీ ఆదివాసీ, గిరిజన తెగల మధ్య చిచ్చు పెట్టడానికి మూడు కార్పొరేషన్లు ఏర్పాటు చేసిందని, దీంతో అత్యధిక జనాభా ఉన్న తమకు తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. కార్పొరేషన్ చైర్మన్ పదవుల్లో అన్యాయం జరిగిందన్నారు. నల్గొండ లోక్‌సభస్థానంలో తమ ఓటు బ్యాంకు సుమారు 3.50 లక్షలుందని, అక్కడ బీజేపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డిని గెలిపిస్తామన్నారు. సమావేశంలో జేఏసీ నాయకులు ఎస్సీ నాయక్, లక్పతి నాయక్, అఖిల్ నాయక్, ప్రభాస్ నాయక్, పవన్ రాథోడ్, మాణిక్యం పాల్గొన్నారు.



అభివాదం చేస్తున్న గిరిజన సంఘాల జేఏసీ నాయకులు

నూతన విషయాలపై పరిశోధిద్దాం



ఖైరతాబాద్ లేక్‌వ్యూ పార్కులో వాకర్లకు అవగాహన కల్పించిన సిటీ నేచర్ చాలెంజ్ ప్రతినిధులు

ఖైరతాబాద్, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): పార్కులు, పర్యాటక ప్రాంతాలు, ఇతర పురావస్తు ప్రదేశాల్లో సందర్శకులకు ప్రకృతిలో కనిపించే నూతన విషయాలను కనిపెట్టి పంపిస్తే వాటిపై పరిశోధనలు చేసి పుట్టుపూర్వోత్తరాలను కనుగొనే ప్రయత్నం చేస్తామని సీఎన్‌సీ ప్రతినిధులు తెలిపారు. సిటీ నేచర్ చాలెంజ్, హైదరాబాద్ ప్రతినిధులు ఈనెల 26నుంచి 29వరకు చేస్తున్న గ్లోబల్ సిటీ నేచర్ చాలెంజ్ కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం ఖైరతాబాద్‌లోని లేక్‌వ్యూ పార్కులో వాకర్లకు అవగాహన కల్పించారు. నూతనంగా కనిపించే క్రిమి కీటకాలతో పాటు పక్షులు, వాతావరణంలో కలిగే మార్పులు, ఇతర నూతన పర్యావరణ విషయాలను ఫొటోలు, వీడియోలు తీసి సిటీ నేచురల్ చాలెంజ్ వెబ్‌సైట్‌కు పంపిస్తే వాటిని పిశీలించి నూతన విషయాలపై అధ్యయనం చేస్తామని తెలిపారు.

ఇందులో హెచ్‌ఎండీఏ అర్బన్ ఫారెస్ట్రీ డైరెక్టర్ రఘువీర్, అసిస్టెంట్ డైరెక్టర్ విశ్వప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు హరేకృష్ణ సాంస్కృతిక శిక్షణ శిబిరం

● మే 2 నుంచి ప్రారంభం



క్యాంప్ పోస్టర్ విడుదల చేసిన సత్యగౌర చంద్రదాస ప్రభుజీ

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): హరేకృష్ణ మూవ్‌మెంట్ సాంస్కృతిక విభాగం ఆధ్వర్యంలో మే 2 నుంచి 25వ తేదీ వరకు "సాంస్కృతిక శిక్షణ శిబిరం-2024" నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన పోస్టర్, షెడ్యూల్‌ను బంజారాహిల్స్ హరేకృష్ణ స్వర్ణ దేవాలయంలో శుక్రవారం హరేకృష్ణ మూవ్‌మెంట్ హైదరాబాద్ అధ్యక్షుడు సత్యగౌర చంద్రదాస ప్రభుజీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల్లో ఆధ్యాత్మికత, ఆచార వ్యవహారాలను పెంపొందించే లక్ష్యంతో చాలా ఏళ్లుగా సాంస్కృతిక శిబిరం నిర్వహిస్తున్నామని తెలిపారు. వివరాలకు 81436 55188లో సంప్రదించాలన్నారు.

శిక్షణ శిబిరం నిర్వహించే ప్రదేశాలు

●హరే కృష్ణ గోల్డెన్ టెంపుల్, బంజారాహిల్స్ ●హరేకృష్ణ హెరిటేజ్ టవర్ - కోకాపేట ●హరే కృష్ణ కల్చరల్ సెంటర్-కంది, సంగారెడ్డి ● వైశ్య హాస్టల్, కాచిగూడ ●మాగ్నాస్ మెజెస్టిక్ మెడోస్, కొల్లూరు ●రాజుపుష్ప అట్రియా- గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్‌మెంట్స్, కోకాపేట

బేరియాట్రిక్ సర్జరీతో మధుమేహం మాయం



మధుమేహం నుంచి బయట పడ్డ రోగులతో వైద్యులు నిషాసోని, వేణుగోపాల్ పరీక్, థెరిస్సా

బంజారాహిల్స్, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): అత్యాధునిక పద్ధతిలో హై బీఎంఐ రోగులకు బేరియాట్రిక్ సర్జరీ చేయడంవల్ల వారిలో మధుమేహం మాయం అవుతుందని వైద్యులు నిరూపించారు. ఒడిశా రాష్ట్రానికి చెందిన ముగ్గురు రోగులు కేర్ ఆస్పత్రిలో ట్రాన్స్‌ఫర్‌మేటివ్ సర్జరీ చేయించుకొని మధుమేహం నుంచి మందులు కూడా వాడాల్సిన అవసరం లేకుండా ఉపశమనం పొందారని శుక్రవారం ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సయ్యద్ కమ్రాన్ హుస్సేన్ శస్త్రచికిత్స వివరాలను వెల్లడించారు. ఈ సర్జరీలో భాగంగా హార్మోన్ ఉత్పత్తిని ప్రేరేపించడానికి కడుపు, పేగుల్లో కొన్నిమార్పులు చేయడంవల్ల మధుమేహం తిరిగి రాదని వైద్యులు డా. వేణుగోపాల్ పరీక్ తెలిపారు. అధికబరువు ఉన్న వారు చాలామంది ప్రతి నిత్యం డైట్‌ను అనుసరిస్తూ వ్యాయామం చేయాలన్నారు. కొంత మంది పొట్ట భాగం తగ్గకపోవడంతో బేరియాట్రిక్ వైపు చూస్తున్నారన్నారు. మధుమేహం, హై బీఎంఐ ఉన్న వారిలో ఈ తరహా సర్జరీవల్ల చాలా ప్రయోజనాలు ఉంటాయని చెప్పారు. ఈ సమావేశంలో డాక్టర్ నిషాసోని, డాక్టర్ థెరిస్సా పాల్గొన్నారు.



ప్రతిష్ఠాపనకు హాజరైన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, కార్పొరేటర్ విజయారెడ్డి

ఘనంగా పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన

బంజారాహిల్స్, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): బంజారాహిల్స్ రోడ్డు నెంబరు-2 ఇందిరానగర్‌లో పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన శుక్రవారం ఘనంగా జరిగింది. ఉదయం నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితుల మంత్రోచ్చరణ మధ్య పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, కార్పొరేటర్ పి.విజయారెడ్డి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

పీహెచ్‌డీ దరఖాస్తులకు అంబేడ్కర్ వర్సిటీ ఆహ్వానం

● మే 3 చివరి తేదీ

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): డా.బి.ఆర్.అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం 2023-24 విద్యా సంవత్సరానికి పీహెచ్‌డీ కోర్సుల్లో ప్రవేశానికి అర్హులైన వారి నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు విశ్వవిద్యాలయ అధికారులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు విశ్వవిద్యాలయ వెబ్ పోర్టల్ www.braou.ac.in(లేదా) www.braouonline.inలో ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు. ఎంట్రన్స్ ఫీజు రూ.1500, ఎస్సీ, ఎస్టీ దివ్యాంగులకు రూ. వెయ్యి నిర్ణయించినట్లు తెలిపారు. దరఖాస్తులకు మే 3 చివరి తేదీ అని, పరీక్ష మే 25న హైదరాబాద్ కేంద్రంలో ఉదయం 9నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉంటుందని, వివరాలకు 040-23680411/498/240లో సంప్రదించవచ్చని సూచించారు.

అంబేడ్కర్ వర్సిటీ బీఎడ్ (ఓడియల్) వెబ్ ఆప్షన్

● చివరి తేదీ ఏప్రిల్ 30

హైదరాబాద్ సిటీ: డా.బి.ఆర్. అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం 2023-24 విద్యా సంవత్సరానికి బీఎడ్(ఓడియ ల్) ఆన్‌లైన్ వెబ్ ఆప్షన్ కోసం ఏప్రిల్ 30వ తేదీలోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని విద్యార్థి సేవల విభాగం డైరెక్టర్ డా.ఎల్వీకే రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. మెరిట్ ర్యాంక్‌లు, రిజర్వేషన్ల ప్రకారం సీట్ల కేటాయింపు ఉంటుందని, ఎంపికైన అభ్యర్థుల జాబితాను మే 8న విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌లో పొందుపరుస్తామని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు విశ్వవిద్యాలయ పోర్టల్‌ను www.braouonline.in లేదా www.braou.ac.inను సందర్శించాలని ఆయన సూచించారు.

రూ.17.80 లక్షలు స్వాధీనం

రెజిమెంటల్‌బజార్: ద్విచక్ర వాహనంపై నగదు తరలిస్తూ సరైన పత్రాలు చూపకపోవడంతో నగదును మార్కెట్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గురువారం ఎన్నికల తనిఖీలలో భాగంగా మార్కెట్ పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఇద్దరు వ్యక్తులను తనిఖీ చేయగా రూ. 17.80 లక్షలు లభించాయి. సంతోష్, కృష్ణ తరలిస్తున్న సదరు డబ్బు నిర్మల్ జువెల్లర్స్‌కు చెందినవి, బ్యాంకులో వేసేందుకు వెళ్తున్నట్టు తెలిపినా ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో స్వాధీనం చేసుకుని ఇన్‌కామ్ ట్యాక్స్ శాఖకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.

వేర్వేరు ప్రాంతాల్లో గంజాయి పట్టివేత

● పలువురి అరెస్ట్

అడ్డగుట్ట, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): రైల్వే అదనపు డీజీపీ మహేష్ భగవత్, సికింద్రాబాద్ డివిజనల్ రైల్వే సెక్యూరిటీ కమిషనర్ డెబస్మితి బెనర్జీల ఆదేశాల మేరకు రైళ్లలో ప్రత్యేక శక్తి నాగమ్మ పేరుతో టీంను ఏర్పాటు చేశామ హైదరాబాద్ ఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ కల్పన తెలిపారు.

డోర్నకల్ రైల్వే స్టేషన్‌లో శుక్రవారం ఉదయం 'శక్తి నాగమ్మ' ఆపరేషన్ టీం రైల్వే మహిళా కానిస్టేబుళ్లతో పాటు ఎస్సై నసీమాబేగం టీం ఇన్‌చార్జి సురేష్ ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. ఈ నేపథ్యంలో కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో బి-5 కోచ్‌లో సుకంటి సామా అనే యువతి ట్రాలీ బ్యాగులో 23 కిలోల గంజాయి సరుకు ఉన్నట్టు గమనించి ఆమెను అదుపులోకి తీసుకుని విచారించారు. ఒడిశా నుంచి సరుకు తీసుకొస్తున్నట్టు విచారణలో తేలింది. నిందితురాలి నుంచి రూ.5.75 లక్షల విలువ చేసే 23 కిలోల గంజాయితో పాటు రూ.6.99 లక్షల విలువ చేసే బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. నిందితురాలిపై కేసు నమోదు చేసి డోర్నకల్ జీఆర్‌పీ పోలీస్‌స్టేషన్‌కు బదిలీచేశామని సీఐ కల్పన తెలిపారు.



ఆర్పీఎఫ్ పోలీసుల అదుపులో గంజాయి రవాణ నిందితురాలు

కోణార్క్ ఎక్స్‌ప్రెస్ రైలులో..

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్: బేగంపేట్ రైల్వే స్టేషన్‌లో ఆగి ఉన్న కోణార్క్ ఎక్స్‌ప్రెస్ రైలులో గంజాయిని పట్టుకున్నట్టు హైదరాబాద్ ఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ కల్పన తెలిపారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం బేగంపేట్ రైల్వే స్టేషన్‌లో ఆర్పీఎఫ్ ఔట్‌పోస్టు ఎస్సై నసీమా బేగం, సీటీఐ అధికారి త్రిమూర్తులతో పాటు కానిస్టేబుళ్లు బేగంపేట్ రైల్వే స్టేషన్‌లో తనిఖీలు చేపట్టారు. ఆ సమయంలోనే బేగంపేట్ రైల్వే స్టేషన్‌లో ఆగిన కోణార్క్ ఎక్స్‌ప్రెస్ రైలులో జనరల్ బోగిలో ఆర్పీఎఫ్ పోలీసులు తనిఖీచేయగా, రూ.లక్షల విలువ చేసే 4కిలోల గంజాయి పొడి సరుకు ఉన్నట్టు గుర్తించారు. ఈ గంజాయికి సంబంధించిన వ్యక్తి ఆచూకీ దొరకపోవడంతో గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

కూకట్‌పల్లి: గంజాయి విక్రయిస్తున్న ఓ వ్యక్తిని కూకట్‌పల్లి పోలీసులు అరెస్టు చేశారు. ఇన్‌స్పెక్టర్ కృష్ణమోహన్ తెలిపిన వివరాల ప్రకారం.. పశ్చిమబెంగాల్ ముర్షిదాబాద్ బాలి ప్రాంతానికి చెందిన సద్దాం హుస్సేన్(32) మూసాపేటలోని ఆంజనేయనగర్‌లో నివాసముంటూ లేబర్ పని చేస్తుంటాడు. ఇతను అధిక సంపాదనకు ఆశపడి గంజాయి విక్రయించాలని నిర్ణయించుకొన్నాడు. తన సొంతూరు నుంచి గంజాయి తెప్పించి స్థానిక యువత, లేబర్‌కు విక్రయించడం ప్రారంభించాడు. సమాచారం అందుకొన్న పోలీసులు ఎస్సై ప్రేమ్‌సాగర్ ఆధ్వర్యంలో సద్దాం హుస్సేన్‌ను గురువారం అదుపులోకి తీసుకొన్నారు. అతడి నుంచి 2కిలోల గంజాయి ప్యాకెట్లు స్వాధీనం చేసుకొన్నారు. కేసు నమోదు చేసుకొన్న పోలీసులు నిందితుడ్ని శుక్రవారం కోర్టులో హాజరుపర్చారు.

కాంగ్రెస్‌ను భారీ మెజారిటీతో గెలిపించండి


మాణికేశ్వర్‌నగర్‌లో శ్రీరామ గండికోట వడ్డెర కమ్యూనిటీ భవనాన్ని ప్రారంభిస్తున్న దానం నాగేందర్, తదితరులు


దానం నాగేందర్ ఇంటివద్ద ఆయన సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన అడ్డగుట్ట బీజేపీ నేతలు

● సికింద్రాబాద్ లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్

తార్నాక, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ అన్నారు. శుక్రవారం తార్నాక డివిజన్ మాణికేశ్వర్ నగర్‌లో శ్రీరామ గండికోట వడ్డెర కమ్యూనిటీ భవనం ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయి ప్రారంభించారు. అనంతరం ఎన్నికల ప్రచారంలో భాగంగా మాణికేశ్వర్ నగర్‌లో రోడ్ షో నిర్వహించి హస్తం గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లును అభ్యర్థించారు. ఈ సందర్భంగా దానం నాగేందర్ మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా ప్రజా సేవకు అంకితమైన నగరంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కోసం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి చేసిందేమీ లేదని, నియోజకవర్గంలో సమస్యలను పరిష్కరించడంలో ఆయన పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థిగా తనను గెలిపిస్తే కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేకంగా నిధులు తీసుకొచ్చి సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజవర్గాల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

మాణికేశ్వర్ నగర్ బస్తీ వాసుల సౌకర్యార్థం మాణికేశ్వర్‌నగర్ బస్తీలో రూ.50 కోట్లతో ప్రభుత్వ ఆస్పత్రి నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంగీకారం తెలిపారని అన్నారు. అదే విధంగా వడ్డెర కులస్థుల సంక్షేమానికై వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతశోభన్ రెడ్డి, సికింద్రాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదం సంతోష్, జీడీ అమర్నాథ్ గౌడ్, శ్రీరామ గండికోట వడ్డెర సొసైటీ అధ్యక్షుడు గండికోట కుమార్, ప్రధాన కార్యదర్శి జి. కిరణ్, శ్రీనివాస్, వెంకటేష్, యాదయ్య, వేముల శ్రీనివాస్, లింగయ్య, నర్సింహ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బీజేపీ నేతలు

అడ్డగుట్ట, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ నియోజకవర్గం అడ్డగుట్ట డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ మంద అశ్వినీ, మంద సురేష్ ఆధ్వర్యంలో దాదాపు 100 మంది శుక్రవారం సికింద్రాబాద్ లోక్‌సభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంద సురేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు ఆనందంగా ఉన్నారని, అందుకే దానం నాగేందర్ సమక్షంలో పార్టీలో చేరామన్నారు.

దానంకు లక్ష ఓట్లు వచ్చేందుకు కృషి

చిక్కడపల్లి, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్‌కు ముషీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో లక్ష ఓట్లు వచ్చేందుకు కృషి చేస్తున్నామని ఆ పార్టీ గాంధీనగర్ డివిజన్ అధ్యక్షుడు అభిషేక్ కెన్నడీ తెలిపారు. శుక్రవాంం సబర్మతీనగర్ సుబాని మసీదు, స్వామి వివేకానందనగర్ అకిల్ షా మసీదులో పార్టీ నేతలతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అభిషేక్ కెన్నడీ మాట్లాడుతూ ముషీరాబాద్ నియోజకవర్గంలో ముఖ్యంగా గాంధీనగర్ డివిజన్‌లో కాంగ్రెస్ ఓటు బ్యాంకు చెక్కుచెదరలేదన్నారు. ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు గుర్రం శంకర్, చంద్రకళశంకర్, నర్సింగ్‌రావు పాల్గొన్నారు.


దానం నాగేందర్‌కు ఓటు వేయాలని కరపత్రాలు పంచుతున్న గంట రాజు సాగర్


మసీదు వద్ద ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ అధ్యక్షుడు అభిషేక్ కెన్నడీ


శ్రీరామ్‌నగర్ మసీదు వద్ద ప్రచారం చేస్తున్న రహ్మత్‌నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి


అల్వాల్‌లో ఎన్నికల ప్రచారంలో మల్కాజిగిరి బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్


ప్రచారంలో ఈటల జమున, కార్పొరేటర్ శ్రీవాణి

ప్రజలకు అందుబాటులో ఉంటా.. ఆశీర్వదించండి

● మల్కాజిగిరి లోక్‌సభ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్

అల్వాల్, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు అందుబాటులో ఉండి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం అల్వాల్ సర్కిల్ పరిధిలోని అల్వాల్, వెంకటాపురం డివిజన్‌లో ఆయన నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ.. కేంద్రంలో మోదీ సర్కార్ ఉంటేనే దేశం అభివృద్ధి బాటలో పయనిస్తుందన్నారు. మూడోసారి ప్రధానిగా నరేంద్రమోదీని చేయడానికి ప్రజలందరూ పెద్దఎత్తున ఎన్నికల్లో పాల్గొని కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఈటల కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ కౌన్సిలర్ నిమ్మ కృష్ణారెడ్డి, చింతల మాణిక్యారెడ్డి, శేఖర్, రవికిరణ్, లక్ష్మణ్, మురళీ, మహేందర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, సుజాత పాల్గొన్నారు.

ఈటల జమున ప్రచారం

రామంతాపూర్, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): రామంతాపూర్ డివిజన్ ఇందిరానగర్‌లో ఈటల రాజేందర్‌కు మద్దతుగా ఆయన సతీమణి జమున, కార్పొరేటర్ బండారు శ్రీవాణితో కలిసి ప్రచారం నిర్వహించారు. కమలం గుర్తుపై ఓటు వేసి ఈటల రాజేందర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి, నాయకులు జగదీష్, బాలకృష్ణగౌడ్, వెంపాటి శ్రీనివాస్, మంగాగౌడ్, అంబటి భాగ్యలక్ష్మీ, వీణ తదితరులు పాల్గొన్నారు.

ఈటలకు మద్దతుగా భేతి..

కాప్రా, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌కు మద్దతుగా మాజీ ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి శుక్రవారం హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలో ప్రచారం నిర్వహించారు. కైలాసగిరి, రాజీవ్‌నగర్, ఇందిరానగర్, నవోదయనగర్‌లో ఆయన పాదయాత్ర చేసి కరపత్రాలను అందజేశారు. కమలం గుర్తుకు ఓటు వేసి ఈటల రాజేందర్‌ను అధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షుడు మహేష్, నాయకులు రమేష్, లక్ష్మణ్, నవీన్ యాదవ్, రాజేశ్వర్, మురళీచారి పాల్గొన్నారు.

మౌలాలి, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): మల్కాజిగిరి లోక్‌సభ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌కు మద్దతుగా మౌలాలి డివిజన్‌లోని మారుతీనగర్‌లో బీజేపీ సీనియర్ నాయకులు చంద్రశేఖర్ యాదవ్‌తో కలిసి ఆంజనేయులు, రవీందర్, శ్రీనివాస్ గుప్త ఆనందల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.


హెచ్‌బీ కాలనీలో ప్రచారం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి తదితరులు

సీఎం సమక్షంలో కాంగ్రెస్ గూటికి మోహన్‌రెడ్డి

ఉప్పల్, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): ఉప్పల్ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎలుగెటి మోహన్‌రెడ్డి శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. కాంగ్రెస్‌పార్టీ ఘర్‌వాపసీ పేరుతో ఇచ్చిన పిలుపులో భాగంగా ఇతర పార్టీలోని నేతలు తిరిగి కాంగ్రెస్ గూటికి చేరుతున్నారు. ఈ క్రమంలోనే మోహన్‌రెడ్డి గతంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. కార్యక్రమంలో లోకేందర్ రెడ్డి, బండారి వెంకట్‌రెడ్డి, రమాకర్‌రెడ్డి పాల్గొన్నారు.


పద్మారావుగౌడ్‌కు మంగళహరతితో స్వాగతం పలుకుతున్న మహిళలు

ఇద్దరు రౌడీ షీటర్లకు జైలు

బౌద్ధనగర్, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): ఇద్దరు రౌడీ షీటర్‌లకు పది రోజులు జైలుశిక్ష విధిస్తూ కోర్టు తీర్పునిచ్చింది. అడ్మిన్ ఎస్సై బాలరాజు తెలిపిన వివరాల ప్రకారం.. పద్మారావునగర్ హమాలీ బస్తీకి చెందిన డి.నర్సింగ్ (43) బుధవారం స్థానికంగా న్యూసెన్స్ చేస్తూ మహిళలతో అసభ్యంగా మాట్లాడటంతో పాటు అడ్డువచ్చిన ఓ వ్యక్తిపై దాడికి పాల్పడ్డాడు. స్థానికుల ఫిర్యాదు మేరకు డి.నర్సింగ్‌పై పోలీసులు ఈ-పెట్టి కేసును నమోదు చేశారు. అదే విధంగా బాగ్‌లింగంపల్లికి చెందిన మాజీ రౌడీషీటర్ కె.నర్సింగ్(32) బుధవారం రాత్రి సీతాఫల్‌మండి టీఆర్‌టీ కాలనీకి వచ్చి న్యూసెన్స్ చేసి ఓవ్యక్తిపై దాడికి పాల్పడ్డాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కె.నర్సింగ్‌పై ఈ-పెట్టి కేసును నమోదు చేశారు. ఇద్దరిని శుక్రవారం ఉదయం సికింద్రాబాద్‌లోని 15వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ రవిశంకర్ ముందు హాజరుపర్చారు. ఇద్దరికీ పదిరోజులు జైలుశిక్ష విధిస్తూ జడ్జి తీర్పు చెప్పారు. కోర్టు ఆదేశాల మేరకు నిందితులిద్దరిని చంచల్‌గూడ జైలుకు తరలించారు.


డి. నర్సింగ్


కె.నర్సింగ్

పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను ప్రయాణికురాలికి అప్పగింత

అడ్డగుట్ట, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): రైల్వే స్టేషన్‌లో పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను తిరిగి కొద్ది గంటల్లోనే ప్రయాణికురాలికి అప్పగించారు. హైదరాబాద్ ఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ కల్పన తెలిపిన వివరాల ప్రకారం... హైదరాబాద్ రైల్వే స్టేషన్‌లో ప్లాట్ ఫాం నంబరు 2 లో ఓ ప్రయాణికురాలు తన సెల్‌ఫోన్ పోగొట్టుకుంది. వెంటనే బాధితురాలు ఆర్పీఎఫ్, జీఆర్‌పీ పోలీసులకు ఫిర్యాదు చేసింది. వెంటనే అప్రమత్తమైన పోలీసులు ఆ ప్రాంతంలో ఎస్సై వెంకట్‌రెడ్డితో పాటు కానిస్టేబుళ్లు సెల్‌ఫోన్ కోసం వాకబు చేయగా సెల్‌ఫోన్ ఓ ప్రయాణికుడికి వద్ద ఉన్నట్లు తెలిసింది. వెంటనే ఆ ప్రయాణికుడి నుంచి సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకుని బాధితురాలికి అప్పగించారు.


ప్రయాణికురాలికి సెల్‌ఫోన్ అప్పగిస్తున్న ఎస్సై వెంకట్‌రెడ్డి

పీహెచ్‌డీ దరఖాస్తులకు అంబేడ్కర్ వర్సిటీ ఆహ్వానం

● మే 3 చివరి తేదీ

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): డా.బి.ఆర్.అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం 2023-24 విద్యా సంవత్సరానికి పీహెచ్‌డీ కోర్సుల్లో ప్రవేశానికి అర్హులైన వారి నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తునట్లు విశ్వవిద్యాలయ అధికారులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు విశ్వవిద్యాలయ వెబ్ పోర్టల్ టీటీటీ.ఋబ్రౌఓచి.జీ(లేదా) www.braouonline.inలో ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు. ఎంట్రన్స్ ఫీజు రూ.1500, ఎస్సీ, ఎస్టీ దివ్యాంగులకు రూ. వెయ్యి నిర్ణయించినట్లు తెలిపారు. దరఖాస్తులకు మే 3 చివరి తేదీ అని, పరీక్ష మే 25న హైదరాబాద్ కేంద్రంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉంటుందని వారు తెలిపారు. ఇతర వివరాల కోసం 040-23680411/ 498/ 240లో సంప్రదించవచ్చని సూచించారు.


సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం జాతీయ కార్యదర్శి డాక్టర్ వి.రవి శేఖర్ రెడ్డి. -రాంగోపాల్‌పేట్, ఆంధ్రజ్యోతి


అడ్డగుట్టలో రోడ్‌షో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

దేశం కోసం ఓటు వేయండి: కిషన్‌రెడ్డి

అడ్డగుట్ట, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన కేసీఆర్ నిరుపేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇవ్వకుండా ఫాం హౌస్‌లో పడుకున్నాడని సికింద్రాబాద్ లోక్‌సభ బీజేపీ ఎంపీ అభ్యర్థి కిషన్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి అడ్డగుట్టలో రోడ్ షో నిర్వహించారు. తుకారాంగేట్ నుంచి అడ్డగుట్ట మీదుగా కమ్యూనిటీ హాల్ వద్ద ప్రజల్ని ఉద్దేశించి మాట్లాడారు. కరోనా సమయంలో దేశానికి ప్రధాని మోదీ ఎనలేని సేవలు చేసి ఉచిత వ్యాక్సిన్ ఉచిత మందులు ఎప్పటికప్పుడు వైద్యులు పర్యవేక్షణలో ప్రజల యోగ క్షేమాలు తెలుసుకున్న వ్యక్తి మోదీ మళ్లీ ప్రధాని కావడానికి ఓటు వేసి గెలిపించాలన్నారు. కిషన్ రెడ్డికితమ సంఘం పూర్తి మద్దతు ఉంటుందని ఎమ్మార్పీఎస్ నాయకులు తెలిపారు. అడ్డగుట్టలో మహిళలు రాత్రి కిషన్ రెడ్డి వచ్చేవరకు ఉండి ఆయనకు మంగళ హారతులతో బ్రహ్మరథం పట్టారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సికింద్రాబాద్ ఇన్‌చార్జి డప్పు మల్లికార్జున్, సూరారం సుజాత, జగన్, మహేష్, భిక్షపతి, బీజేపీ సీనియర్ నాయకులు మాజీ మేయర్ బండ కార్తీకరెడ్డి, మేకల సారంగపాణి, కన్నాబిరాం, వీరేశం, రవి ప్రసాద్ గౌడ్, హరి, పలువురుల సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ వర్సిటీ బీఎడ్(ఓడియల్) వెబ్ ఆప్షన్

● చివరి తేదీ ఏప్రిల్ 30

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): డా.బి.ఆర్.అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం 2023-24 విద్యా సంవత్సరానికి బీఎడ్(ఓడియల్) ఆన్‌లైన్ వెబ్ ఆప్షన్ కోసం ఏప్రిల్ 30వ తేదీలోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని విద్యార్థి సేవల విభాగం డైరెక్టర్ డా.ఎల్వీకే రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. మెరిట్ ర్యాంకులు, రిజర్వేషన్ల ప్రకారం సీట్ల కేటాయింపు జరుగుతుందని, ఎంపికైన అభ్యర్థుల జాబితాను మే 8న విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌లో పొందుపరుస్తామని పేర్కొన్నారు.మరిన్ని వివరాల కోసం విశ్వవిద్యాలయ పోర్టల్‌ను www.braouonline.in లేదా www.braou.ac.in ను సందర్శించాలని ఆయన సూచించారు.


ప్రారంభమైన మరకత లక్ష్మీగణపతి అష్టమ వార్షికోత్సవం

అల్వాల్, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): కానాజీగూడలోని మరకత లక్ష్మీగణపతి ఆలయంలో శుక్రవారం అంగరంగా వైభవంగా అష్టమ వార్షిక బ్రహ్మోత్సవాలను వేదమంత్రోచ్చారణల మధ్య ఘనంగా నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక ట్రస్టీ ప్రధాన అర్చకులు డాక్టర్ మోత్కురు సత్యనారాయణ శాస్త్రీ, ట్రస్టీలు ఆరం జ్యోతిల ఆధ్వర్యంలో నిర్వహించిన పూజల్లో భక్తులు పెద్దఎత్తున హాజరయ్యారు.


చలివేంద్రం ప్రారంభోత్సవంలో వీబీజీఎఫ్ చైర్మన్ రాజు తదితరులు

చలివేంద్రం ప్రారంభం

బౌద్ధనగర్, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): నామాలగుండు ఆర్యవైశ్య సంఘం, వీబీజీఎఫ్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం వారాసిగూడ చౌరస్తాలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. వాసవి వెంచర్స్ వీబీజీఎఫ్ చైర్మన్ మడిపడి రాజు ముఖ్య అతిథులుగా పాల్గొని చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ వేసవిలో ఎండలు మండుతున్నాయని, వాహనాదారులు, పాదచారుల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలు ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో అధ్యక్షుడు విశ్వేశ్వరరావు, కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి మధుసూదన్, శ్రీరామరాజు, తిరువీధి ప్రభాకర్, సంతోష్, ప్రవీణ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.


హరేకృష్ణ కల్చర్ క్యాంప్ పోస్టర్ విడుదల చేసిన హరేకృష్ణ మూవ్‌మెంట్ హైదరాబాద్ అధ్యక్షుడు సత్యగౌర చంద్రదాస ప్రభుజీ

పిల్లలకు హరేకృష్ణ సాంస్కృతిక శిక్షణ శిబిరం

● మే 2 నుంచి ప్రారంభం

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): హరేకృష్ణ మూవ్‌మెంట్ సాంస్కృతిక విభాగం ఆధ్వర్యంలో మే 2 నుంచి 25వ తేదీ వరకు "సాంస్కృతిక శిక్షణ శిబిరం-2024" నిర్వహించనున్నారు. ఇందుకు సంబందించిన పోస్టర్, షెడ్యూల్‌ను బంజారాహిల్స్ హరేకృష్ణ స్వర్ణ దేవాలయంలో శుక్రవారం హరేకృష్ణ మూవ్‌మెంట్ హైదరాబాద్ అధ్యక్షుడు సత్యగౌర చంద్రదాస ప్రభుజీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల్లో ఆధ్యాత్మికత, ఆచార వ్యవహారాలను పెంపొందించే లక్ష్యంతో చాలా ఏళ్లుగా సాంస్కృతిక శిబిరం నిర్వహిస్తున్నామని తెలిపారు. వివరాలకు 81436 55188లో సంప్రదించాలని సూచించారు.

వేర్వేరు ప్రాంతాల్లో గంజాయి పట్టివేత

● పలువురి అరెస్ట్

అడ్డగుట్ట, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): రైల్వే అదనపు డీజీపీ మహేష్ భగవత్, సికింద్రాబాద్ డివిజనల్ రైల్వే సెక్యూరిటీ కమిషనర్ డెబస్మతి బెనర్జీల ఆదేశాల మేరకు రైళ్లలో ప్రత్యేక శక్తి నాగమ్మ పేరుతో టీంను ఏర్పాటు చేశామ హైదరాబాద్ ఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ కల్పన తెలిపారు. డొర్నకల్ రైల్వే స్టేషన్‌లో శుక్రవారం ఉదయం 'శక్తి నాగమ్మ' ఆపరేషన్ టీం రైల్వే మహిళా కానిస్టేబుళ్లతో పాటు ఎస్సై నసీమాబేగం టీం ఇన్‌చార్జి సురేష ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. ఈ నేపథ్యంలో కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో బి-5 కోచ్‌లో సుకంటి సామా అనే యువతి ట్రాలీ బ్యాగులో 23 కిలోల గంజాయి సరుకు ఉన్నట్టు గమనించి ఆమెను అదుపులోకి తీసుకుని విచారించారు. ఒడిశా నుంచి సరుకు తీసుకొస్తున్నట్టు విచారణలో తేలింది. నిందితురాలి నుంచి రూ.5.75 లక్షల విలువ చేసే 23 కిలోల గంజాయితో పాటు రూ.6.99 లక్షల విలువ చేసే బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. నిందితురాలిపై కేసు నమోదు చేసి డోర్నకల్ జీఆర్పీ పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేశామని సీఐ కల్పన తెలిపారు.


ఆర్పీఎఫ్ పోలీసుల అదుపులో గంజాయి రవాణ నిందితురాలు

కోణార్క్ ఎక్స్‌ప్రెస్ రైలులో..

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్: బేగంపేట్ రైల్వే స్టేషన్‌లో ఆగి ఉన్న కోణార్క్ ఎక్స్‌ప్రెస్ రైలులో గంజాయిని పట్టుకున్నట్టు హైదరాబాద్ ఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ కల్పన తెలిపారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం బేగంపేట్ రైల్వే స్టేషన్‌లో ఆర్పీఎఫ్ ఔట్‌పోస్టు ఎస్సై నసీమా బేగం, సీబీఐ అధికారి త్రిమూర్తులతో పాటు కానిస్టేబుళ్ల బేగంపేట్ రైల్వే స్టేషన్‌లో తనిఖీలు చేపట్టారు.

ఆ సమయంలోనే బేగంపేట్ రైల్వే స్టేషన్‌లో ఆగిన కోణార్క్ ఎక్స్‌ప్రెస్ రైలులో జనరల్ బోగిలో ఆర్పీఎఫ్ పోలీసులు తనిఖీచేయగా, రూ.లక్షల విలువ చేసే 4కిలోల గంజాయి పొడి సరుకు ఉన్నట్టు గుర్తించారు. ఈ గంజాయికి సంబంధించిన వ్యక్తి ఆచూకీ దొరకపోవడంతో గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

కూకట్‌పల్లి: గంజాయి విక్రయిస్తున్న ఓ వ్యక్తిని కూకట్‌పల్లి పోలీసులు అరెస్టు చేశారు. ఇన్‌స్పెక్టర్ కృష్ణమోహన్ తెలిపిన వివరాల ప్రకారం.. పశ్చిమబెంగాల్ ముర్షిదాబాద్ బాలి ప్రాంతానికి చెందిన సద్దాం హుస్సేన్(32) మూసాపేటలోని ఆంజనేయనగర్‌లో నివాసముంటూ లేబర్ పని చేస్తుంటాడు. ఇతను అధిక సంపాదనకు ఆశపడి గంజాయి విక్రయించాలని నిర్ణయించుకొన్నాడు. తన సొంతూరు నుంచి గంజాయి తెప్పించి స్థానిక యువత, లేబర్‌కు విక్రయించడం ప్రారంభించాడు.

సమాచారం అందుకొన్న పోలీసులు ఎస్సై ప్రేమ్‌సాగర్ ఆధ్వర్యంలో సద్దాం హుస్సేన్‌ను గురువారం అదుపులోకి తీసుకొన్నారు. అతడి నుంచి 2కిలోల గంజాయి ప్యాకెట్లు స్వాధీనం చేసుకొన్నారు.

కేసు నమోదు చేసుకొన్ని పోలీసులు నిందితుడ్ని శుక్రవారం కోర్టులో హాజరుపర్చారు.

మెట్టుగూడలో పద్మారావుగౌడ్ పాదయాత్ర

చిలకలగూడ, ఏప్రిల్ 26, (ఆంధ్రజ్యోతి): అసెంబ్లీ ఎన్నికల కంటే ఎక్కువ మెజారిటీతో గెలిపించాలని సికింద్రాబాద్ నియోజకవర్గం పార్లమెంట్ అభ్యర్థి పద్మారావుగౌడ్ కోరారు. మెట్టుగూడ డివిజన్‌లో శుక్రవారం పద్మారావుగౌడ్, డివిజన్ ఇన్‌చార్జి కిషోర్‌గౌడ్, కార్పొరేటర్ రాసూరి సునీతతో కలిసి పాదయాత్ర నిర్వహించి ఇంటింటికి తిరిగి బీఆర్ఎస్‌కి ఓటు వేయాలని కోరారు. డీబీఆర్ లైను నుంచి ప్రారంభించి యస్‌వీఎస్ గల్లీ, పాండవుల బస్తీ, చింతబావిలో పర్యటించారు. అనంతరం పద్మారావు మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు, నాయకులు కష్టపడి పార్టీ విజయానికి కృషి చేయాలని సూచించారు. మహిళలు మంగళహరతులతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో సికింద్రాబాద్ అసెంబ్లీ ఇన్‌చార్జి రాజీవ్‌సాగర్, బీఆర్ఎస్ రాష్ట్ర యువజన విభాగం నాయకులు రామేశ్వర గౌడ్, కిరణ్‌గౌడ్, కార్పొరేటర్లు లింగాని లక్ష్మీప్రసన్న, కంది శైలజ, హేమ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఓబీసీ మోర్చా అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్

రేపు గౌడ ఆత్మీయ సమ్మేళనం

బౌద్ధనగర్, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): అంబర్‌పేట్ బతుకమ్మకుంటలో ఈ నెల 28వ తేదీ మధ్యాహ్నం తలపెట్టిన గౌడ ఆత్మీయ సమ్మేళానికి సికింద్రాబాద్ నియోజకవర్గం నుంచి గౌడ కులస్థులు భారీ ఎత్తున తరలిరావాలని ఓబీసీ మోర్చా అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్ కోరారు. శుక్రవారం వారాసిగూడ బీజేపీ కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పి.రవిప్రసాద్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన సికింద్రాబాద్‌గౌడ సంఘ నాయకుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సికింద్రాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గంగాపురం కిషన్‌రెడ్డి గెలుపుకోసం గౌడకులస్థులు పనిచేయాలన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, కన్వీనర్ కందాడి నాగేశ్వరరెడ్డి, నాయకులు వెంకటేష్‌గౌడ్, ప్రకాశ్‌గౌడ్, రమేష్‌గౌడ్, బుర్ర శ్రీనివాస్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

సికింద్రాబాద్‌లో...

సికింద్రాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి గంగాపురం కిషన్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ శుక్రవారం సీతాఫల్‌మండి డివిజన్‌లో మాజీ మేయర్ బండ కార్తీకరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పలు అపార్ట్‌మెంట్లకు వెళ్లి పార్లమెంట్ ఎన్నికల్లో కమలం గుర్తుకు ఓటువేసి బీజేపీని గెలిపించాలని కోరారు.


నివేదితతో కరచాలనం చేస్తున్న మహిళలు

అండగా నిలిచిన ప్రజలను మరిచిపోలేను: నివేదిత

సికింద్రాబాద్, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): తండ్రిని, చెల్లిని కోల్పోయిన తనకు కొండంత అండగా నిలిచిన కంటోన్మెంట్ ప్రజలను జీవితాంతం మరిచిపోలేనని సికింద్రాబాద్ కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత అన్నారు. 3వ వార్డు మాజీ సభ్యురాలు బి.అనితప్రభాకర్ ఆధ్వర్యంలో శుక్రవారం పలు కాలనీల్లో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తండ్రి సాయన్న చూపిన బాటలో నడిచి కంటోన్మెంట్ అభివృద్ధికి పాటు పడాలని చెల్లెలు లాస్య నందిత తపనపడిందని వారి ఆశయ సాధనకు తాను కృషి చేస్తానని చెప్పారు. బీఆర్ఎస్ అభ్యర్థి నివేదితను గెలిపించాలంటూ 2వ వార్డులో బోయిన్‌పల్లి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ టి.ఎన్.శ్రీనివాస్, 8వ వార్డులో కంటోన్మెంట్ మాజీ సభ్యుడు లోకనాథం ఆధ్వర్యంలో కార్యకర్తలు ఇంటింటికి ప్రచారం నిర్వహించారు.

రూ.17.80 లక్షలు స్వాధీనం

రెజిమెంటల్‌బజార్, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): ద్విచక్ర వాహనంపై నగదు తరలిస్తు సరైన పత్రాలు చూపక పోవడంతో నగదును మార్కెట్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గురువారం ఎన్నికల తనిఖీలలో భాగంగా మార్కెట్ పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఇద్దరు వ్యక్తులను తనిఖీ చేయగా రూ. 17.80 లక్షలు లభించాయి. డబ్బు తరలిస్తున్న సంతోష్, కృష్ణ అనే ఇద్దరు సదరు డబ్బు నిర్మల్ జువెల్లర్స్‌కు చెందినవి బ్యాంకులో వేసేందుకు వెళ్తున్నట్లు తెలిపినా ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో స్వాధీనం చేసుకుని ఇన్‌కమ్ ట్యాక్స్ శాఖకు అప్పగించినట్లు మార్కెట్ పోలీసులు తెలిపారు.